# అనుబంధాలు

హు! నేనీ అన్నం తినను' అని గొడవ పెట్టింది కవితాలత.

'తినకపోతే ఎలా లతా? ఆకలితో పడుకుంటావా?' అన్నాడు వేణుగోపాల్.

'లేకపోతే ఈ మేకులు (అన్నము) తినమంటావా?' ఎదురు ప్రశ్న వేసింది కవిత.

'నేను సినిమాకి రాను బాబూ అంటే వీల్లేదని తీసుకెళ్ళావు. 11 గంటలకి అన్నం మేకుల్లాగా ఉందంటే మరి ఉండదూ? అసలు నీలాంటి సుకుమారిని కాలేజీలో చదివించటమే తప్పు. చెల్లిని చూడరా అని చిన్నాన్న నిన్ను నాకు అప్పగించటం రెండవ తప్పు' అన్నాడు వేణు అసమానంతో చెల్లెలవంక చూడకుండానే.

'చిట్టి చెల్లివి, బంగారు తల్లివి కదూ, లతా! తినవూ' అన్నాడు ప్రాధేయ పడుతూ చెల్లెలి వంక తిరిగి. కవితవంక చూచి అదిరి పడ్డాడు వేణు.

కవిత కన్నీరు బలవంతాన ఆపుకోటానికి ప్రయత్నిస్తూ తలవంచుకొని నిల్చుంది.

'ఏమిటే అది? ఏదో చిరాకుగా ఉండి నే నన్న మాటలకు కష్టపెట్టుకుంటావా?' అన్నాడు వేణు బాధతో.

'నన్ను హాస్టలులో చేర్పించెయి అన్నయ్యా? నిన్ను చాలా విసిగిస్తున్నాను' అంది కవిత వెక్కి వెక్కి ఏడుస్తు.

'కవితా! ఏమిటది? ఛీ! ఛీ! ఏడవకూడదు ఇంకెప్పుడు నిన్ను ఏమీ అనను. ఏదీ నా వంక చూచి నవ్వవూ' అన్నాడు వేణు. లత నవ్వేసింది.

'నేను వెళ్ళి పళ్ళు, చపాతీలు తీసుకు వస్తాను. తలుపు వేసుకో' అన్నాడు వేణు జోళ్లు తొడుక్కుంటూ.

'తొందరగా రా బాబూ నాకు భయం' అంది కవిత.



శ్రీ విఠల్ ప్రొడక్షన్స్
& కో వారి
"అగ్గిభరాటా" చిత్రంలో
హాస్య నటద్వయం
బాలకృష్ణ-వాణిశ్రీ.

'చిటికెలో రాను' అని సంచి తీసుకొని వెళ్ళాడు వేణు.

తలుపు గడియవేసి కుర్చీలో చేరబడింది కవిత. కవితభావం చిత్రమైనది. ధనవంతుల ఏకైక బిడ్డ అవటం వల్ల, అతి సుకుమారంగా పెరిగింది. BSC చదవటానికి ఆమె వేణుఉన్న ఊరు వచ్చింది. హాస్టల్‌లో చేర్పించటానికి కవిత నాన్నగారు ఒప్పుకోలేదు. వేణుఎలాగూ చిన్న ఇల్లు తీసుకుని కాలేజిలో BSC Socond Year చదువుతున్నాడు. కవితను వేణుకు అప్పగించారు. కవిత రాక వేణుకానందం కల్గించింది. గదిలో తానొక్కడు బిక్కు బిక్కుమంటు ఉండేవాడు. కవిత వచ్చేసరికి ఇంటికి క్రొత్తకళ వచ్చింది. గలగలగాజుల రవములు, కిలకిల తాను నవ్వుతు తనను నవ్వించే నవ్వులు ఆ ఇంటికి పెట్టని భూషణములయినవి. కవితకు వేణంటే విపరీతమైన ప్రేమ. వేణు కూడ కవిత తనకు చెల్లెలు లేనిలోటు తీర్చుతుంది అనుకుంటాడు తనలో తాను చాలా

రచన;
ఆర్. మైథిలీకుమారి

సార్లు. తలుపు ఎవరో తడుతున్నారు. కవితకు ఆశ్చర్యమేసింది. అన్నయ్య ఇప్పుడేకదా వెళ్ళాడు. అప్పుడే వచ్చేశాడా? ఇక్కడకు బజారు దగ్గర కూడ కాదు అనుకుంది. మళ్ళీ తలుపు చప్పుడయింది.

వస్తున్నా అంటూ తెలుపు తెరిచింది. 4 సంవత్సరాల బాబు నిల్చొని ఉన్నాడు. కొద్దిగా చెరిగిన ఉంగురాల జుత్తు, పెద్ద కళ్ళు, కోలముఖము, చిన్నగడ్డము, గులాబి రంగు చాయ. అప్పుడే వికసించిన మల్లెపూవులా ఉన్నాడు. కవితవంక రెప్పార్పకుండ చూసాడు.

'ఎవరు బాబూ నువ్వు?' అంది కవిత లాలనగా.



శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి "అగ్గిభరాటా" లో క్రొత్త నటులు రామదాసు_గణేష్ మోతుకూరి సత్యం.

'నాపేరు బాబుకాదు, లవికుమార్' అన్నాడు బాబు ఠీవిగా.

'సరేలే రవికుమారేలే ఇక్కడికి ఎందుకు వచ్చావు?' అంది కవిత నవ్వుతు.

'ఆకలేసింది. మీ ఇల్లు కన్పించింది వచ్చాను.'

'మీ అమ్మలేదా?'

'అమ్మా? లేదు. నేను పుట్టాక చచ్చి పోయింది' అన్నాడు బాబు దిగులుగా.

'మరి నాన్న' జాలిగా అడిగింది కవిత.

ఎక్కలితో పారిపోయాడు.

మరి నువ్వు ఎవరి దగ్గర ఉంటున్నావు?

మామయ్య దగ్గఱ.

మీ మామయ్య ఏది?

'నన్ను రైల్లో కూర్చొబెట్టి మామయ్య ఇప్పులే వత్తాను లవీ అని వెళ్ళి పోయాడు. రైలు కదిలిపోయినా మావయ్య రాలేదు. రైలులోని వాళ్ళు నన్ను ఇక్కడ దించేసి వెళ్ళిపోయారు.'

'అయ్యో పాపం అనుకుంది కవిత. కవితలో ఆలోచనలు పరిగెట్టసాగాయి. రవిని చూస్తే రవి నిండా 5 సం॥ అయినా లేని పసివాడు. తనవాళ్ళను గూర్చి ఆచూకీ అయినా చెప్పలేక పోతున్నాడు. పేపర్లో రవిని గురించి ప్రచురిస్తే రవి మామయ్య తీసుకెళతాడేమో! ఒకవేళ రవి మామయ్య రాకపోతే రవిని అనాధశరణాలయానికి పంపిస్తే. కాని ఆ ఆలోచన కవితకే క్రూరమనిపించింది. కారణమేమంటే కవిత, వేణు ఒకసారి ఆ వూరి అనాధ శరణాలయము చూడటానికి వెళ్ళారు. కవిత అక్కడ పిల్లల్ని బాగా పరీక్షించింది. వాళ్ళు తమ మేడమ్ ప్రక్కన ఖరీదైన దుస్తుల్లో నిల్చొన్న కవితను వింతగా, భయంగా చూశారు. ఒకమూడేళ్ళ పాప చింపిరితలతో, మురికిగౌనుతో చనువుగా తన దగ్గరకు రాబోయింది.

'డర్టీ గర్ల్! దూరంగా ఉండు. నీ మురికి ఆమెకు కూడా అంటుకుంటుంది' అందిమాడమ్ ఆ పాపను కసిరికొడ్తూ. ఆ పాప మొహం చిన్నబోయింది. దీనంగా తనవంక చూసింది. 'రాపాపా' అని తను ఎత్తుకొని ముద్దుపెట్టుకొని తను తెచ్చిన చాకలేట్లుఇచ్చింది. అబ్బ ఆ పసిపాప మొహంలో ఎంత ఆనందం తనను చూసి నవ్వింది. ఆ నవ్వు తను ఎప్పటికి మర్చిపోలేదు. ఆ శరణాలయంలో ఆయాలు పిల్లలను కొట్టడం. తిట్టడం తప్ప లాలించటం తను చూడలేదు. ఆ శరణాలయం నుండి తిరిగి వచ్చిన కవిత మూడు రోజుల వరకు మళ్ళీ మామూలు మనిషి కాలేకపోయింది. అటువంటి ఆ నరకం అనాధశరణాలయంలో రవిని చూస్తూ ఎలా వదిలి వెయ్యటం? పోనీ వాళ్ళ మామయ్యని కలుసుకొనేనరకు తానే రవి బాధ్యత వహిస్తే? కవిత మనస్సు తేలికయింది. రవికి బిస్కట్లు ఇచ్చి తన ఒడిలో కూర్చొబెట్టుకుంది.

'నిన్నేమని పిలవాలి?' అన్నాడు రవి కవిత మెడలో లాకెట్టు తిప్పుతూ.

'అక్క' అంది కవిత నవ్వుతూ.

'అక్క బలే! బలే!' అని చప్పట్లు కొట్టేడు బాబు.

కాలచక్రంలో రెండు సంవత్సరాలు గడిచి పోయాయి. బాబుకోసం ఎవరూ రాలేదు. బాబుని కవిత ఆయా సహాయంతో పెంచుతుంది. బాబు కాస్త పొడుగయ్యాడు. చాలా తెలివైన వాడు. చెప్పిన విషయం ఇట్టే గ్రహిస్తాడు. కవిత కాలేజీనుండి రాగానే 'అక్కా' అని కాళ్ళకు పెనవేసుకు పోతాడు. వాడు మామయ్యని పూర్తిగా మర్చి పోయాడు. కవితే తనకు అన్ని పనులు చేయాలి. కవితకు ఒక్కొక్కసారి కష్టంగా ఉండేది. చదువుకో వాలి, బాబుకి పనులు చేయాలి. కాని కవిత విసుక్కోనేదికాదు. రవి తరువాతే ఆమె పని, చదువు, రవే ఆమె ప్రాణం. ఏనాటిదో ఈ అనుబంధం అనుకొనేవాడు వేణు.

'కవితా! నీచేత ఎవరూ పనిచేయించలేరు గాని బాబు బాగా చేయించుకుంటున్నాడుగా' అనేవాడు వేణు.

కవిత నవ్వి ఊరుకొనేది.

* * *

ఆ రోజు ముందు హాల్లో ఈజీఛెయిర్‌లో కూర్చుని వేణు పేపరు చదువుతున్నాడు. కవిత బాబుకి స్నానం చేయించి తల దువ్వుతుంది. ఇంతలో 35 ఏళ్ళ యువకుడు హాల్లోకి వచ్చాడు. 'రవీ!' అని బాబుని కవిత చేతుల్లోంచి తీసుకొని తన గుండెకు హత్తుకున్నాడు గట్టిగా.

ఎవరితను? చూస్తే లక్షాధికారిలాగ ఉన్నాడు. రవి మేనమామా అంతే. అయ్యోం జాలి అనుకుంది కవిత తనలో. బాబు అతని చేతుల్లోంచి విడిపించుకొని భయంగా కవితను పెనవేసుకు పోయాడు.

'ఎవరండీ మీరు' అన్నాడు వేణు.

'రవి మేనమామను.'

'ఓహో మీరేనా ఆనాడు అంత నిర్దయగా చిన్నపిల్లడిని రైల్లో వదిలివేసినవారు. అన్నాడు వెటకారంగా'

'క్షమించండి ఆనాడు చిల్లిగవ్వయినా చేతిలోలేని నాడు అల్లా చెయ్యవలసి వచ్చింది. ఇప్పుడు మా వ్యాపారంలో బాగా లాభాలు వచ్చాయి.'

'అందుకని ఇప్పుడు బాబుని తీసుకుపోవటానికి వచ్చారా?' అన్నాడు వేణు సూటిగా.

'అవునండి' అన్నాడతను తలవంచుకొని నేరస్థునిలా.

'బాబుని మేము పెంచుకుంటాము ఇస్తారా?' అంది కవిత తన్ను తాను నిగ్రహించుకొని.

'వీల్లేదు' అన్నాడు రవి మామయ్య.

'ఎందుకని' కోపంతో రెట్టించాడు వేణు.

'వాళ్ళ అత్త రవికోసం బెంగపెట్టుకుంది.'

'అన్నయ్యా! నువ్వూరుకో. అని సంజ్ఞ చేసింది కవిత వేణుకు. వేణు మరి మాట్లాడ లేదు. తన పెనవేసుకొని పోయిన రవి బాబు చిన్నారిచేతులను అతి కష్టంమీద విడదీసి అతని చేతుల్లో పెట్టింది కవితాలత. బాబు అతని చేతుల్లోంచి విడిపించుకోటానికి ప్రయత్నించి విఫలుడై అక్కా! అక్కా! అని ఏడవ సాగాడు.

'వెళ్లు బాబూ! సుఖంగా ఉండు నన్ను మరచిపోరవీ'అంది దుఃఖాన్నాపుకుంటు కవిత, 'అక్కా! అక్కా!' అని గుంజుకో సాగాడు బాబు.

'అన్నయ్యా నాబాబు అన్నయ్యా!' అని గొల్లున ఏడుస్తూ తనగదిలోకి వెళ్ళిపోయింది.

'తీసుకువెళ్ళండి రావుగారూ! మీరు చేస్తున్న పని ఎటువంటిదో మీకు తెలియదు. చెప్పినా అర్థం కాదు. కవితకు బాబుకు ఏనాటి అనుబంధమో ఇది. మీరు బాగా చిగురించి

# — షా సూక్తులు —

* శ్రీ రామవరపు జగన్మోహనరావు *

కొంతమంది రాజభోగాలవల్ల ఎంతోమంది దరిద్రం రాజుతోంది రావణాకాష్ఠలాగ.

× × ×

జాతికెల్లా పెద్ద జాడ్యమూ, నికృష్టమైన నేరమూ— పేదరికమేనని చాలామందికి తెలీదు.

× × ×

అన్ని నేరాలకు మూలకారణం పేదరికం.

× × ×

పవిత్రమైన డబ్బు ఈ ప్రపంచంలోనే లేదు.

× × ×

ఫలానా 'పెద్దమనిషి' అనిపించుకునే ఇవాళ్టి దొంగ దొరలకన్న 'ఫలానా రోగ్' అనిపించుకునే దొంగే ఎప్పటికీ సిసలైన దొర.

× × ×

సంపన్నులు బొర్రలు బాగా పెంచడం వల్ల, అన్నార్తులైనవారి ఆత్మలను శమింపజేసినప్పుడే, ఆ మనిషి పనికొక పుణ్యమూ— పురుషార్థమూ దక్కుతుంది.

× × ×

సంపన్నులకు కుడి ఎడమ భుజాల్లా కాపలా కాచేది మతమూ—ఆర్థికశాస్త్రవేత్తలూ.

× × ×

మనిషికి పేదరికం, పూర్వజన్మ సుకృత ఫలమని ప్రజానీకానికి ఉగ్గుపాలతో నూరిపోస్తున్నాది మతం. చావు తర్వాత స్వర్గంలో దివ్య జీవితాన్ని గూర్చిన పగటి కలలతో వారిని పోషిస్తున్నాది మతం. ఇంకొకరు, సంపన్నులు గుత్తకు తీసుకున్న లైసెన్సు కూలీలు – ఆర్థికశాస్త్రవేత్తలు – 'స్టాటిస్టిక్స్' తోనూ, Facts తోనూ 'దరిద్రం తప్పనిసరి' అని ప్రతిపాదిస్తున్నారు.

× × ×

బ్రతుకు తెరువుకోసం నీ దగ్గర్నుండి కొన్ని రూపాయలను మస్కా కొట్టాడని, అతని జీవితాన్నుండే కొన్ని ఏళ్ళను తస్కరిస్తున్నావు నువ్వు!

× × ×

పేదరికపు మాటున జరిగే ప్రతి కీడు మంచిదే!

ఒకవేపు బీద ఎల్లప్పుడూ పేదరికంతో బాధపడూ, తన కూతుళ్ళు రోగాల్ని సరఫరా చేస్తూంటే,—తన కొడుకులు నిరుద్యోగ సమస్యనీ–రౌడీయిజాన్నీ–పిక్ పాకెట్లనీ వ్యాప్తి చేస్తూంటే – ఇంకోవేపు సంపన్నుడు ఇలలో స్వర్గ సౌఖ్యాలకోసం ఖజానాల్ని కుప్పలు తెప్పలుగా పోస్తున్నాడు.

× × ×

మనిషి డబ్బు కావాలనుకోవడం చాలా ఆరోగ్యకరమైన సంగతి. అది లేకపోతే, తన బుర్రనైనా తాకట్టు పెట్టుకోడానికి తయారౌతాడు.

---

పుష్పించియున్న ఈ అనుబంధ లతను త్రెంచేస్తున్నారు. ఇందుకు మిమ్మల్ని హృదయమున్న ఏ జీవి క్షమించదు. వెళ్ళండి. అన్నాడు గట్టిగా వేణు కన్నీళ్ళు తుడుచుకొంటూ.

అతను విషపున్నవ్వు నవ్వి బాబును బరాబరా లాక్కునిపోయి టాక్సీలో పడవేశాడు. టాక్సీ కదిలింది. 'అక్కా!' అని బాబు హృదయం బ్రద్దలయేలా కేకవేసి స్పృహ తప్పిపోయాడు బాబు.